శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త



# జిల్లాలో నాలుగు ఎంఎస్ఎంఈ పార్కులకు ముఖ్యమంత్రిచే

**వర్చువల్‌గా శంకుస్థాప : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**



**నెల్లూర కలెక్టరేట్, మే 24, ప్రభాతవార్త** రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర స్థాయి కార్యక్రమం కింద విజయవాడలోని అంబేద్కర్ ఆడిటోరియం నుండి ఈ సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా 39 ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మన జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో నాలుగు ఎంఎస్ఎంఈ పార్కులకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా, సంబంధిత ఎమ్మెల్యేలు అధ్యక్షులుగా శంకుస్థాపనలు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

**- జిల్లాలో ప్రతిపాదిత ఎంఎస్ఎంఈ పార్కుల వివరాలు**

కొవూరు నియోజకవర్గం – పడుగుపాడు గ్రామంలో 14 ఎకరాలు 47 సెంట్ల విస్తీర్ణంలో, కావలి నియోజకవర్గం, దగదర్తి మండలం, ఉలవపాడు గ్రామం పరిధిలో 21 ఎకరాల విస్తీర్ణంలో, ఉదయగిరి నియోజకవర్గం, దుత్తలూరు మండలం దుత్తలూరు గ్రామం పరిధిలో 22 ఎకరాలు 43 సెంట్ల విస్తీర్ణంలో, గూడూరు నియోజకవర్గం – కడివేడు గ్రామంలో 20 ఎకరాల విస్తీర్ణంలో పార్కులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు పారిశ్రామికాభివృద్ధికి మరింత ఊతం లభించనుందని కలెక్టర్ తెలిపారు.

# నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ

**- మీ కోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం**

**- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**



**నెల్లూరు కలెక్టరేట్, మే 24, ప్రభాతవార్త** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ మీకోసం.ఏపి.జివోవి.ఇన్ ద్వారా నమోదు చేసుకోవచ్చును. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సంబంధించి సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్‌ను సంప్రదించవచ్చును. కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా, మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ తదితర ఏర్పాట్లు చేయడమైనది. అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు స్థల పరిశీలన



**కోవూరు, మే24 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని థర్మల స్టేషన్ ప్రాంతంలో ఉన్న స్థలంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు ఆదివారం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి స్థల పరిశీలన కార్యక్రమం చేపట్టారు. ఈ ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సూచనలతో ఎంఎస్ఎంఈ పార్కు శంకుస్థాపన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆ ప్రాంతాన్ని ఎమ్మెల్యే నిశిత పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి, జొన్నవాడ దేవస్థాన చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, పార్టీ నాయకులు సూరిశెట్టి శ్రీనివాసులు, డి. శ్రీనివాసులునాయుడు, జెట్టి మదన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఫోన్ చేయండి.. మీ సమస్య చెప్పండి...

**- కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం**

**- ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**



**నెల్లూరు రూరల్, మే 24, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రత్యేకంగా "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం మే 25,26 తేదీన ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గ ప్రజలు తమ గ్రామాల్లో ఉన్న తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్, పెన్షన్లు, సంక్షేమ పథకాలు తదితర సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావచ్చని పేర్కొన్నారు. ప్రజలు 8557999999 ఫోన్ నంబర్‌కు కాల్ చేసి తమ సమస్యలను వివరించవచ్చని తెలిపారు. ప్రజల సమస్యలను వినడం మాత్రమే కాకుండా, సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా పనిచేయడమే తన లక్ష్యమని, ప్రతి కుటుంబ సమస్య తన సమస్యగానే భావిస్తున్నానని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.

# ఓ.జి హబ్ ప్రారంభించిన... ఎంపి వేమిరెడ్డి,ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

**- షెటిల్ ఆడి అందర్ని ఉత్సహపరిచిన వేమిరెడ్డి దంపతులు**



**బుచ్చి మే 24 ప్రభాతవార్త** యుతకు క్రీడాలు చాలా కీలకం అని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెంలోని ఎంకె లేవుట్‌లో భువనేశ్వర్ మురళీ, శైలజా కుమారులు మహదేవ్, సిద్దార్థ మరియు మిత్రులు మహేష్, మణికుమార్ కొత్తగా నిర్మించిన ఓ.జి హబ్‌ను ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రారంభించారు.కొద్ది సేపు షెటిల్ ఆడి అందర్ని ఉత్సహపరిచారు. అనంతరం వారు మాట్లాడుతు మహానగరాలకు దీటుగా ఇటువంటి హబ్ బుచ్చి మున్సిపాల్టీలో ఏర్పాటు చేయడం అభినదనీయమని నిర్వాహకులను అభినందించారు. యువత నిత్యం ఇటువంటి హాబ్‌కి వస్తే వారు ఎంతో ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్‌నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి , గౌరవాధ్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి ,టిడిపి టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, నీటి సంఘం అధ్యక్షులు బత్తల హరికృష్ణా, బుచ్చిరెడ్డిపాళెం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాలకొండయ్య దంపతులు ,నీటి సంఘం డైరక్టర్ మారంపూడి జగదీష్, మైనార్టీ నాయకులు షబ్బీర్, ఫర్వీనా, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిపక్షాలవి పసలేని ఆరోపణలు

**- మంత్రి నారాయణ**

**- నెల్లూరులో విద్యపై మంత్రి నారాయణ ప్రత్యేక దృష్టి**

**- 20కోట్లతో అంతర్జాతీయ స్థాయి పాఠశాల నిర్మాణం**

**- 15వేల మంది పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యే లక్ష్యంగా అడుగులు**

**- టీచర్ పోస్టుల భర్తీలో ప్రతిపక్షాల ఆరోపణలపై మండిపడ్డ మంత్రి**



**నెల్లూరు, మే 24, ప్రభాతవార్త-వైద్యం** విద్యావ్యవస్థలో రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలవాలన్నది యువనేత నారా లోకేష్ సంకల్పమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. ఆయన ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు. నెల్లూరు సిటీలో 15 వేల మంది నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను ఉచితంగా అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. నెల్లూరులోని పరమేశ్వరి నగర్‌లో మంత్రి నారాయణ పర్యటించారు. వక్ఫ్‌బోర్డు స్థలంలో 20 కోట్ల వ్యయంతో స్విమ్మింగ్ ఫుల్‌తో కూడిన అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణ పనులను మంత్రి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆశయాలకు అనుగుణంగా వీఆర్సీ తరహాలోనే మరో 14 పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో సిద్దం చేస్తున్నామన్నారు. అవన్నీ పూర్తయితే 15 వేల మంది పేద విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. డిసెంబర్ నాటికి ఎండ్ టు ఎండ్ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, అమృత్ పనులు పూర్తి చేసి, నగరాన్ని దుమ్ములేని నగరంగా మారుస్తామని హామీ ఇచ్చారు. గత పాలనపై తీవ్ర విమర్శలు గుప్పించారు. పరిపాలన చేతకాక వ్యవస్థలను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ప్రస్తుతం చంద్రబాబు పాలనలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అసత్య ఆరోపణలతో పబ్బం గడుపుతోందని మండిపడ్డారు. పారదర్శకంగా జరుగుతున్న ఉపాధ్యాయుల నియామక పక్రియను చూసి ప్రతిపక్షాలు అక్కసు వెళ్లగక్కుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద విద్యార్థుల పట్ల మంత్రి నారాయణ చూపుతున్న ప్రత్యేక చొరువను డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ప్రశంసించారు. సొంత నిధులు, సీఎస్ఆర్ నిధులతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తున్న తీరు అభినందనీయమన్నారు. వక్ఫ్‌బోర్డు స్థలంలో స్కూల్ నిర్మాణం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. అనంతరం మంత్రి ఇరుగాళ్లమ్మ సంఘంలోని మండల పరిషత్ పాఠశాలను పరిశీలించారు. అక్కడ నుంచి14వ డివిజన్ బాలాజీనగర్ చేరుకుని గ్రీనరీ, బ్యూటిఫికేషన్ పనులను పరిశీలించారు. ప్రత్యేక శ్రద్దతో పని చేస్తున్న స్థానిక కార్పొరేటర్ కర్తం ప్రతాపరెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, మేయర్ దేవరకొండ సుజాత అశోక్, డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, 42వ డివిజన్ ప్రెసిడెంట్ షేక్ ఖలీల్ అహ్మద్, డివిజన్ ప్రధాన కార్యదర్శి షేక్ రఫీ అహ్మద్, పార్లమెంట్ మైనార్టీ కార్యదర్శి షేక్ కాలేషా, డివిజన్ కోఆర్డినేటర్ షేక్ ఉమర్, నెల్లూరు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇంతియాజ్, రాష్ట్ర మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నౌషాద్, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరక్టర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జొన్నవాడ కామాక్షితాయి వార్షిక ఆదాయం కోటి రూపాయాలు

**- ఆలయ చైర్మన్ అశోక్‌రెడ్డి, ఆర్వభూమి వెంకట శ్రీనివాసులురెరడ్డి**



**బుచ్చి మే 24 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి వార్షిక ఆదాయం కోటి రూపాయాలు వచ్చిందని ఆలయ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, ఆలయ ఇఒ ఆర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి తెలిపారు.ఆదివారం ఆలయం జరిగిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో బ్రహ్మోత్సవాలు ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించామని అన్నారు. మంత్రికి,ఎమ్మెల్యేకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. జొన్నవాడ కామాక్షితాయి కి ఆదాయ పెరిగిందని అన్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం హుండి ఆదాయం గణనీయంగా పెరిగిందని చెప్పారు.ఈ సంవత్సరం హుండి ఆదాయం 34 లక్షల 80 వేల పై చిలుకు ఆదాయం వచ్చిందని చెప్పారు. అలాగే 22 నెలలో 3 కోట్లా 6 లక్షల 92 వేలు పిక్సెడ్ డిపాజిట్ చేయడం జరిగిందని అన్నారు. దేవస్థానం మిగులు నిదుల నుండి మరో 75 లక్షలు పిక్సెడ్ డిపాజిట్ చేస్తామని ఆయన తెలిపారు.దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో పవిత్రపుణ్యక్షేత్రాలైన శ్రీశైలం, కాళహస్తి, విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధినుండి మొట్టమొదట సారిగా సారె తీసుకొని రావడం జరిగిందని. ఇది శాశ్వతంగా వస్తుందని అన్నారు. బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పూర్తి స్థాయిలో జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని అన్నారు.ట్రస్టుబోర్డు మెంబర్లు,అర్చకస్వాములు,మోతకాపులు ,గ్రామప్రజలు అందరి సహకారంతో బ్రహ్మోత్సవాలు విజయవంతంగా చేశామని అన్నారు. త్వరలో అన్నదానానికి నూతనంగా నిర్మించిన భవనాన్ని ప్రారంభిస్తామని వారు తెలిపారు. ఈనెల 31 వ పదహారురోజుల పండుగాస్వామి అమ్మవార్లకు కన్నుల పండుగగా నిర్వహిస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో ట్రస్టు బోర్డు మెంబర్లు పి. సుమలత, కీలుకుప్ప శ్రీనివాసులు, సుధాకర్, సుధారాణి, శారద ప్రధాన అర్చకులు గంగా ప్రసాద్ స్వామి, అలాగే టిడిపినాయకులు పవన్,శివకుమార్ తదితరులు పాల్గోన్నారు.

# జాతీయ రహదారి సిమెంటు రోడ్డు నిర్మాణంలో పర్యవేక్షణ లోపం

**..రోడ్డుపై కానరానీ నీటి క్యూరింగ్**



**రాపూరు, మే 24 ప్రభాతవార్త** జాతీయ రహదారి నిర్వహణలో భాగంగా లక్షలాధి రూపాయిల ప్రజాధనంతో రాపూరు పట్టణంలో జాతీయ రహదారి 565లో నిర్మిస్తున్న సిమెంటు రోడ్డు నిర్మాణంలో నేషనల్ హైవే అధికారులు పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తుంది. రోడ్డు నిర్మాణం బాగనే చేపట్టినప్పటికి రోడ్డు నిర్మాణం తరువాత రోడ్డుపై మట్టికట్టలు నిర్మించి నీటితో నింపి కనీసం వారం రోజులు వుంచాల్సిన అవసరం వుంది. అయితే రహదారి నిర్మాణం చేపట్టిన గుత్తేదారుడు రోడ్డు నిర్మించి ఆ రోడ్డు పూర్తిగా ఆరే వరకు ఆ రోడ్డుపై ఎటువంటి వాహనాలు రాకుండా రోడ్డుపై అడ్డంగా ఎవైనా పెట్టి మట్టి కట్టలు నిర్మించి నీటితో రోడ్డును బాగా క్యూరింగ్ చేయాల్సిన అవసరం వుంది. అయితే రోడ్డు నిర్మిస్తున్న కాంట్రాక్టర్ రోడ్డుపై మట్టి కట్టలు ఏర్పాటు చేసినప్పటికి రోడ్డుపై వాహనాల రాకపోకలకు అడ్డుగా ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో ఒకపక్క రోడ్డు వేస్తుంటే మరోపక్క ఆదే రోడ్డుపై ఆటోలు, బైక్‌లు తిరుగుతునే వున్నాయి. దీంతో రోడ్డును క్యూరింగ్ చేసే వీలు లేకుండా పోయింది. అయితే రోడ్డు నిర్మాణం సమయంలో రోడ్డు నాణ్యంగా నిర్మిస్తున్నారా లేక నాశీరకంగా వుందా, నిర్మించిన రోడ్డుపై మట్టి కట్టలు కట్టి క్యూరింగ్ చేస్తున్నారా లేదా అన్న విషయాలను పరిశీలించాల్సిన జాతీయ రహదారి ఇంజనీరింగ్ అధికారులు ఎక్కడా కాన రాకపోవడంతో కాంట్రాక్టర్ రోడ్డుపై నీరు ఇంటి ముందు కల్లాప చల్లిన విధంగా రోడ్డుపై నీరు చల్లుతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలా నీరు క్యూరింగ్ లేకుండా వుంటే రోడ్డు ఎన్ని రోజులు వుంటుందో అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికైనా జాతీయ రహదారి రోడ్డు నిర్మాణాన్ని నేషనల్ హైవే ఇంజనీరింగ్ ఉన్నతాధికారులు పరిశీలించి సిమెంటు రోడ్డు నిర్మాణంలో వాటర్ క్యూరింగ్ సరిగా పట్టేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

# కండలేరులో 40.270 టీయంసీల నీటిమట్టం



**రాపూరు, మే 24, ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జళాశయంలో ఆదివారం ఉదయానికి 40.270 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. జళాశయం నుండి లో లెవల్ స్లూయిస్ ద్వారా 50 క్యూసెక్కులు, కండలేరు హెడ్ రెగ్యులేటం ద్వారా 1280 క్యూసెక్కులు,హెడ్ రెగ్యులేటర్ పవర్ హౌస్ ద్వారా 710 క్యూసెక్కుల చొప్పున మొత్తం 2040 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

# మహానాడు సన్నాహక కమిటి సమావేశం







**కోవూరు, మే 24, ప్రభాతవార్త :** నెల్లూరులోని మన కోవూరు నియోజక వర్గం లో భారీ స్థాయిలో మహానాడు నిర్వహించాలని భావించినప్పటికీ, అంతర్జాతీయ పరిస్థితులు, ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన ఇంధన పొదుపు పిలుపు నేపథ్యంలో ఈసారి మహానాడును హైబ్రిడ్ విధానంలో మన ముఖ్యమంత్రి నారాచంద్రబాబు టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ మే 27, 28 తేదీల్లో నిర్ణయించారు ఆధునిక టెక్నాలజీతో రాష్ట్రవ్యాప్తంగా 1875 క్లస్టర్ కేంద్రాల్లో మహానాడు నిర్వహణకు తెలుగుదేశం పార్టీ పటిష్ఠ ఏర్పాట్లు చేస్తోంది. పసుపు పండుగను వైభవంగా నిర్వహించేందుకు కోవూరు నియోజకవర్గం లో 11 క్లస్టర్లలో మహానాడు వేదికల ను సిద్ధం చేశాం. మహానాడు మనందరి పండుగ... మన మనసు నిండుగా జరిగే వేడుక. ఉరకలెత్తే ఉత్సాహంతో సన్నద్ధం కావాలి. పండుగ వాతావరణంలో మహానాడు నిర్వహించుకుందాం. మహానాడును ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని టీడీపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మహానాడు కేవలం పార్టీ కార్యక్రమం మాత్రమే కాదు, అది తెలుగుదేశం పార్టీ బలం, క్రమశిక్షణ, త్యాగం, సంస్థాగత స్ఫూర్తికి ప్రతీక. తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం ఏర్పడిన పార్టీగా టీడీపీ ఎప్పుడూ ప్రజలతోనే ఉంటుంది. ఈసారి మహానాడును "స్త్రీ శక్తి మహానాడు" థీమ్ తో నిర్వహిస్తున్నారు. మహిళలకు పెద్దపీట వేయడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం. మహానాడు వేదికలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్, బూత్, ఇన్ చార్జ్ లు గ్రామ కమిటీ, సభ్యులు తప్పనిసరిగా పాల్గొనాలి.

**బుచ్చిరెడ్డిపాళెం టౌన్ పరిధిలో రెండు క్లస్టర్లు ఏర్పాటు చేశాం** తెలుగుదేశం పార్టీ ఆఫీసులో ఒకటి, మరొకటి SS FUNCTION HALL లో ఏర్పాటు చేశాం. బుచ్చిరెడ్డిపాళెం రూరల్ సంభందించి టౌన్ లోని KVR కళ్యాణ మండపంలో ఏర్పాటు చేశాము. కోవూరులో తెలుగుదేశం పార్టీ ఆఫీసులో ఒకటి ఏర్పాటు చేయగా, లేగుంట పాడులోని PP ఫంక్షన్ హాల్ లో మరొకటి ఏర్పాటు చేశాం. కొడవలూరు మండలానికి సంబంధించి రాజుపాలెంలో గల PSR ఫంక్షన్ హాల్ లో ఒకటి ఏర్పాటు చేశాం. అలాగే దామేగుంట గ్రామంలో గల SAS కళ్యాణ మండపంలో మరొకటి ఏర్పాటు చేశాం. విడవలూరు మండలానికి సంబంధించి వావిళ్ల లోప్రత్యేకంగా మహానాడు వేదిక ను సిద్ధం చేశాం. అలాగే ఊటుకూరు గ్రామంలో LRB ఫంక్షన్ హాల్ లో మరొకటి ఏర్పాటు చేశాం. ఇందుకూరుపేట మండలానికి సంబంధించి జగదేవి పేటలో G కన్వెన్షన్ హాల్లో ఒకటి ఏర్పాటు చేయగా. ఇందుకూరుపేట లో SS ఫంక్షన్ హాల్ లో మరొకటి ఏర్పాటు చేశాం. ప్రతి మహానాడు వేదికలో పార్టీ శ్రేణులు, నాయకులు సమన్వయంతో పనిచేసేలా క్లస్టర్ వ్యవస్థను రూపొందించాం.ఉదయం 9 గంటల నుండి సాయంత్ర 5 వరకు క్రమశిక్షణతో పాల్గొనాలని పిలునిస్తున్నా. మహానాడు ప్రాంగణానికి ఇరువైపులా పసుపు మయం చేయాలి మహానాడు వేదిక వద్ద తెలుగు దేశం పార్టీ జెండా ఆవిష్కరించాలి పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించాలి. మహానాడు వేదిక వద్ద బూత్ కన్వీనర్లు ,యూనిట్ ఇన్ చార్జ్‌లు, మండల పార్టీ అధ్యక్షులు, ఇతర నాయకులు తమ హాజరును తప్పక నమోదు చేయాలి.

# ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం

**- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి**

**- విద్యార్థులకు అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘంచే పురస్కారాలు**

**- కార్యక్రమంలో పాల్గొన్న వేమిరెడ్డి దంపతులు**



**నెల్లూరు, మే 24, ప్రభాతవార్త-వైద్యం** అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం వారు ప్రతిభ విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. వారి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్గీయ గ్రోసు గోపాలయ్య మెమోరియల్ గోల్డ్ మెడల్ బహుమతి ప్రధానోత్సవంలో పాల్గొనడం సంతోషంగాఉందన్నారు. రాష్ట్ర గాండ్ల, తెలికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వర్గీయ గ్రోసు గోపాలయ్య మెమోరియల్ గోల్డ్ మెడల్ ప్రధానోత్సవం నెల్లూరులోని మిని బైపాస్ రోడ్డులోని కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఎంపీ మాట్లాడుతూ గ్రోసు గోపాలయ్య హయాంలో వృద్ధాశ్రమం నిర్వహించే వారని దాంట్లో తనకు భాగస్వామ్యం ఉందన్నారు. యువతను ప్రోత్సహించేలా ప్రతిభా పురస్కారాలు అందజేయడం ద్వారా పోటీ తత్వం పెరుగుతుందన్నారు. రాష్ట్ర స్థాయిలో మొదటి, ద్వితీయ గోల్డ్ మెడల్, పురస్కారాలు అందజేయడంతో పాటు జిల్లాకు ఇద్దరు చొప్పున ఎంపిక చేసి ప్రతిభా పురస్కారాలు అందజేయడం సంతోషదాయకం.. తల్లిదండ్రులను గౌరవించుకునే సంప్రదాయాలు కనుమరుగు అవుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ సేవ గుణాలు అలవర్చుకోవాలన్నారు. దీర్ఘకాలిక ప్రణాళికలతో మంచి మార్గం ఎంచుకుని అడ్డంకులను అధికమించి ఆ దిశగా పయనించాలన్నారు.

**- విద్యార్థులను అభినందించుకోవడం స్ఫూర్తిగా తీసుకోవాలి**

**- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ** బీసీల అభ్యున్నతికి పెద్ద పీట వేసే ప్రభుత్వం ఒక్క నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వమే అన్నారు. పదో తరగతి, ఇంటర్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులను బహుమతులు ఇచ్చి, ప్రోత్సహిస్తూ అభినందించడం గొప్ప విషయం అని, సంఘం వారు చేస్తున్న కార్యక్రమం సమాజం హర్షించదగ్గ విషయం అన్నారు. వారినిస్ఫూర్తిగా తీసుకోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. అఖిల గాండ్ల తెలికుల సంక్షేమం కోసం సంఘం ఏర్పాటు చేసిన స్వర్గీయ గ్రోసు గోపాలకృష్ణయ్య సేవలు ప్రశంసనీయం అన్నారు. వారి కుమారుడు గ్రోసు సుబ్బారావు, కమిటీ సభ్యులు ఆయన పరం పరను కొనసాగించడం అభినందనీయం అన్నారు. వారి ఆశయాలను పంచుకోవడం గొప్ప విషయం అన్నారు. నేడు విద్యార్థులకు అందజేస్తున్న ప్రతిభా పురస్కారాలు వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆశిస్తున్నానన్నారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. విద్యార్థులు రాబోవు రోజులలో సోషల్ మీడియాకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యాలు దిశగా అడుగులు వేయాలన్నారు. వేమిరెడ్డి దంపతులను గ్రోసు సుబ్బారావు ఆధ్వర్యంలో సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు.

# అస్తవ్యస్తంగా జరిగిన డివిజన్ల పునర్విభజన ప్రక్రియలో తక్షణమే మార్పులు చేయాలి

**కమిషనర్ కు లేఖ అందజేసిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి**



**నెల్లూరు కార్పొరేషన్, మే 23, ప్రభాతవార్త :** నెల్లూరు మున్సిపల్ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి డివిజన్ ఇంచార్జ్ లు, కార్పొరేటర్లు, వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ ను కలిసి డివిజన్ల డిలిమిటేషన్ ప్రక్రియలో తలెత్తుతున్న అభ్యంతరాలను ఆదివారం కమిషనర్ కు రాతపూర్వకంగా లేఖ అందజేశారు. ఈ సందర్భంగా నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలో డివిజన్ల డీలిమిటేషన్ ప్రక్రియ అస్తవ్యస్తంగా జరిగిందని, ఆయా డివిజన్లో సరిహద్దులను నిర్ణయించడంలో స్పష్టత లోపించిందని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి కమిషనర్ కు తెలిపారు . వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని డీలిమిటేషన్ ప్రక్రియలోప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మార్పులు చేయాలని కమీషనర్ ను కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నగరపాలక సంస్థ నెల్లూరు నగర నియోజకవర్గంలో డివిజన్ల డీలిమిటేషన్ ప్రక్రియను అస్తవ్యస్తంగా చేశారని ఆరోపించారు. కొన్ని డివిజన్లలో కొంత ఏరియా ను తీసి దూరంగా ఉన్న ఇంకో ప్రాంతంలో కలపడంద్వారా ప్రజలు గందరగోళానికి గురయ్యే పరిస్థితి తలెత్తిందన్నారు. అధికార పార్టీ నేతల ప్రోత్బలంతోనే నగర నియోజకవర్గంలో డివిజన్ల పునర్విభజన ప్రక్రియ అస్తవ్యస్తంగా జరిగిందని విమర్శించారు. నారాయణ పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉంటూ నగర అభివృద్ధికి విఘాతం కలిగించే లాగా డివిజన్ల పునర్విభజన ప్రక్రియ చేపట్టడం సరికాదన్నారు.డివిజన్లో పునర్విభజన ప్రక్రియలో ఎలాంటి మార్పులు చేసిన ప్రజలు తెలుగుదేశం పార్టీని నమ్మే పరిస్థితి లేదన్నారు. నెల్లూరు నగర నియోజకవర్గంలో డివిజన్ల పునర్విభజన ప్రక్రియలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఉన్న అభ్యంతరాలను లిఖితపూర్వకంగా కమిషనర్ కు అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్ చార్జ్ లు, వైసీపీ రాష్ట్ర, జిల్లా, నగర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుజాతనగర్‌లో పోలీసుల మెరుపు దాడి

**- సరైన పత్రాలు లేని 58 వాహనాలు సీజ్**



**వింజమూరు, మే 24, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ పరిధిలోని సుజాతనగర్ కాలనీలో ఆదివారం తెల్లవారుజామున పోలీసులు చేపట్టిన కార్డెన్ సెర్చ్‌లో భారీగా అక్రమ వాహనాలు పట్టుబడ్డాయి. ఉదయగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.వెంకటరావు ఆధ్వర్యంలో వింజమూరు ఎస్సై మాదాల ఉమామహేశ్వరరావు కలిగిరి ఎస్సై ఉమా శంకర్ జలదంకి ఏఎస్సై సుబ్బారావు బృందాలుగా ఈ ఆకస్మిక తనిఖీలు పకడ్బందీగా నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి క్షుణ్ణంగా తనిఖీలు చేయడంతో పాటు కాలనీలోని ప్రతి వాహనాన్ని పరిశీలించారు. ఈ సోదాల్లో సరైన ధృవపత్రాలు సక్రమంగా లేని రిజిస్ట్రేషన్ లేని 2 కార్లు, మూడు ఆటోలు, 53 ద్విచక్ర వాహనాలను గుర్తించి అక్కడికక్కడే స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వెంకటరావు వెల్లడించారు. జిల్లా ఎస్పీ అజితా వేజెండ్ల ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఈ కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు సీఐ తెలిపారు. అసాంఘిక శక్తుల ఆట కట్టించడంతో పాటు అనుమానితుల వివరాలు సేకరించేందుకు ఇలాంటి మెరుపు తనిఖీలు జిల్లా వ్యాప్తంగా నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. నేర నియంత్రణకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పోలీసులకు సహకరించాలని సీఐ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నవోదయలో తాత్వికకు సీటు





**వింజమూరు, మే 24, ప్రభాతవార్త :** వింజమూరులోని శ్రీ సుబ్రహ్మణ్య నవోదయ సైనిక అకాడమీలో శిక్షణ పొందిన దాదిబత్తిన తాత్విక రెడ్డి జవహర్ నవోదయ విద్యాలయంలో సీట్ సాధించింది. రెండో జాబితాలో ఎంపికైన తాత్వికను అకాడమీ డైరక్టర్ బి.సురేంద్ర రాజు అభినందించారు. ఆదివారం తల్లిదండ్రులతో కలిసి అకాడమీకి వచ్చిన తాత్వికను డైరక్టర్ ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం విద్యార్థిని పట్టుదల అకాడమీ శిక్షణ వలనే ఈ విజయం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు కృష్ణారెడ్డి దంపతులు మాట్లాడుతూ అకాడమీ శిక్షణ అద్భుతంగా ఉందని అందుకే ప్రతి ఏటా ఈ ఇనిస్టిట్యూట్ నుండి జిల్లాలోని అత్యధిక నవోదయ సీట్లు సాధిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అండగా మండల వెంకట్రావు

# జయభారత్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం







**కావలి, మే 24 ప్రభాతవార్త :** కావలి డివిజన్‌లోని దివ్యాంగులకు ఏ కష్టం వచ్చినా భరోసా కల్పిస్తూ తన సొంత నిధులను ఖర్చు చేస్తూ వారికి అండగా కావలి ముసునూరు దివ్యాంగుల కాలనీ అధ్యక్షులు, టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ఉపాధ్యక్షులు మండల వెంకట్రావు అందరి ప్రశంసలు పొందారు. దివ్యాంగులు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నందున వారికి వైద్యాన్ని అందించాలని మండల వెంకట్రావు ఆధ్వర్యంలో నెల్లూరు జయభారత్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఆదివారం దివ్యాంగుల కాలనీలో మెగా ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్యశిబిరంలో దివ్యాంగులకే కాకుండా అక్కడ ఉన్న పేద ప్రజలకు కూడా ఉచితంగా కంటి, పన్ను, కిడ్నీ, హృదయం, ఊపరితిత్తుల వైద్యాన్ని అందించడం జరిగింది. వైద్యశిబిరంలో ఉచితంగా బీపీ, షుగర్, కొలెస్ట్రాల్, పరీక్షలు చేసి ఉచితంగా మందులను ఇవ్వడం జరిగింది. వైద్యులు డాక్టర్ గంగాధర్, డాక్టర్ నాగమణిలు వారి సిబ్బందితో కలసి వైద్యసేవలు అందించి తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండవ వెంక్రటావు నెల్లూరు జయభారత్ వైద్యశాల మేనేజ్‌మెంటుకు విచ్చేసిన డాక్టర్లకు వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగులకు అనంతరం మండవ వెంకట్రావుకు జయభారత్ ఆసుపత్రి సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించి అభిమానాన్ని చాటుకొన్నారు. వైద్యశిబిరంలో పాల్గొన్న దివ్యాంగులకు, పేద ప్రజలకు మండల వెంకట్రావు భోజన వసతి కల్పించడం జరిగింది.

# రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

**నెల్లూరు క్రైమ్, మే 24, ప్రభాతవార్త:** నెల్లూరు నగర పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ సమీపంలో ఆదివారం తెల్లవారు జామున ఒక గుర్తుతెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం ఆదివారం తెల్లవారు జామున సుమారు 2 గంటల సమయంలో, వేదాయపాలెం - వెంకటాచలం రైల్వే స్టేషన్ల మధ్య గల 3వ లైన్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. సుమారు 55 నుండి 60 ఏళ్ళ వయస్సు గల ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి, అక్కడ వెళ్తున్న గూడ్స్ రైలు కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు బ్రౌన్ రంగు గీతల చొక్కా, బ్లూ రంగు గీతల లుంగీ ధరించి ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతుని వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు గానీ, ఆనవాళ్లు గానీ లభించలేదు. ఈ ఘటనపై నెల్లూరు రైల్వే స్టేషన్ ఆన్ డ్యూటీ స్టేషన్ మాస్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జి.ఆర్.పి ఎస్సై ఎన్. హరిచందన కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పరిశీలించి, క్షుణ్ణంగా దర్యాప్తు చేపడుతున్నారు. మృతుని వివరాలు తెలిసిన వారు లేదా బంధువులు ఎవరైనా ఉంటే నెల్లూరు రైల్వే పోలీసులను సంప్రదించాల్సిందిగా కోరారు.

# భగత్ సింగ్ కాలనీలో మహిళ ఆత్మహత్య



**నెల్లూరు క్రైమ్, మే 24, ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలో శనివారం ఒక విషాదకర ఘటన చోటుచేసుకుంది. నవాబ్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని భగత్‌సింగ్ కాలనీలో గల టిడ్కో గృహాలలో నివాసముంటున్న షేక్ బదుల్లా బీ (22) అనే వివాహిత భవనం పై అంతస్తు నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం మృతురాలు బదుల్లాబీకి గతంలో మొదటి భర్తతో విడాకులు అయ్యాయి. ఆ తర్వాత ఆమె సుల్తాన్ అనే వ్యక్తిని ప్రేమించి రెండో వివాహం చేసుకుంది. అయితే, గత కొంతకాలంగా వీరి కాపురంలో కుటుంబ కలహాలు రేగాయి. ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురైన బదుల్లాబీ, శనివారం టిడ్కో భవనం పైనుంచి కిందకు దూకేసింది. తీవ్ర గాయాలవ్వడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. సమాచారం అందుకున్న వెంటనే నవాబ్‌పేట పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, ఆత్మహత్యకు గల పూర్తి కారణాలపై దర్యాప్తు చేపట్టినట్లు నవాబ్‌పేట పోలీసులు తెలిపారు.

# నాగులవరం దళితవాడలో ఐదు గడ్డివాములు దగ్ధం



**బిట్రగుంట, మే 24, ప్రభాతవార్త :** బోగోలు మండలం నాగులవరం దళిత వాడలో ఆదివారం ఘోర అగ్ని ప్రమాదం సంబవించింది.దళిత వాడకు చెందిన నక్కా .కొండయ్య, రెగలగడ్డ. ఏడుకొండలు, మేలింగి.ఏసోబ్, అల్లిమ దుగు వెంకటేశ్వర్లు, వలపపురి. తిరుపతి.లకు చెందిన గడ్డివా ములు దగ్ధమైనాయి. అగ్నిమపాక సిబ్బంది తెలియ జేసిన నిర్లక్ష్యం వహించారని బాధితులు ఆరోపిస్తున్నారు. కావలి, నెల్లూరు, వింజమూరు ఫైర్ స్టేషన్ లకు ఫోన్ చేసిన స్పందించలేదని వారు ఆరోపిస్తున్నారు.

# హరి పిచర్స్ అధినేత హరి హఠాన్మరణం



**నెల్లూరు , మే 24 ప్రభాతవార్త విద్య :** అనేక సినిమాలకి జిల్లాలో పంపిణీ దారునిగా వ్యవహరించి అందరికి సుపరిచితులైన హరి పిచర్స్ అధినేత గుజ్జలపూడి హరి కుమార్ అదివారం తెల్లవారుజాము హైద్రాబాద్ లోని ఆయన నివాసంలో హటాన్మరణం చెందారు తెల్లవారుజాము గుండెపోటు రావడంతో అయన మృతి చెందారని కుటుంబసభ్యులు తెలిపారు .కాగా చిత్ర రంగంలో సినీ పంపిణీదారునిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి నటునిగా,నిర్మాతగా ఎదిగారు . పెద్ద పెద్ద సినీ నిర్మాణ సంస్థల్లో కుడా ఆయన భాగస్వాములుగా ఉన్నారు.మృదు స్వభావి ఐన హరి హటాన్మరణం పట్ల పలువురు సినీ ప్రముఖులు, చిత్ర నిర్మాతలు దిగ్భ్రాంతి వ్యక్తం చెసారు ఓ కుటుంభ సభ్యుడిని కోల్పోవటం మిక్కిలి బాధాకరమని హీరో నితిన్ ట్విట్ చెసారు కాగా నేడు ఉదయం 9 గంటలకి నెల్లూరు రూరల్ పరిధిలోని నారాయణ హాస్పిటల్ దగ్గర గల బాబా నగర్ లోని హరి స్వగృహం నుండి ఆయన అంతిమ యాత్ర ప్రారంభమవుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు .మే 13 హరి జన్మదినోత్సవాన్ని సంతోషంగా జరుపుకున్నామని కేవలం 11 రోజుల వ్యవధిలో ఆయన మానుండి దూరమవ్వడం తట్టుకోలేక పోతున్నామని వారి కన్నీరు మున్నీర య్యారు .

# పిల్లల్లో పఠనాసక్తి పెంపొందింపే లక్ష్యం లైబ్రేరియన్ నిరూప



**విడవలూరు, మే 24, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో ఆదివారం వేసవి విజ్ఞాన శిబిరాన్ని నిర్వ హించారు.లైబ్రేరియన్ నిరూప ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో విద్యార్థులకు కథలు చెప్పడం, పుస్తక పఠనం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.అలాగే గ్రంథా లయాల ప్రాధాన్యత, పఠన అలవాటుతో వ్యక్తిత్వ వికాసం ఎలా సాధ్యమవుతుందో వివరించారు. విద్యార్థుల్లో ఉత్సాహం పెంపొందించేలా క్రీడా కార్యక్రమాలు కూడా నిర్వహించారు.వేసవి విజ్ఞాన శిబిరాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకొని తమ పిల్లలకు మంచి భవిష్యత్తు కల్పించాలని లైబ్రేరియన్ నిరూప కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎవరు పోటీ చేసినా నెల్లూరు రూరల్ టీడీపీకి కంచుకోటే

**- మా నాన్న నిరంతర కర్షకుడు- కోటంరెడ్డి సాయి వైష్ణవి నాన్నకు తగ్గ కూతురిగా రాజకీయాల్లోకి అడుగుపెడుతున్న వైష్ణవి - 658 కోట్ల అభివృద్ధి పనులతో నెల్లూరు రూరల్ దూసుకెళ్తోంది - ప్రజలకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా**



**నెల్లూరు రూరల్, మే 24, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ రాజకీయాల్లో మరో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ ఆయన కుమార్తె కోటంరెడ్డి సాయి వైష్ణవి క్రియాశీలక రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆమె మాటలు నియోజకవర్గ రాజకీయాల్లో ప్రత్యేక చర్చకు దారితీశాయి."ఎవరు పోటీ చేసినా నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీకి కంచుకోటే" అంటూ ఆమె ధీమా వ్యక్తం చేశారు."మా నాన్న నిరంతర కర్షకుడు. ప్రజల కోసం, కార్యకర్తల కోసం ఎప్పుడూ కష్టపడుతూనే ఉంటారు. అదే స్ఫూర్తితో నేను కూడా ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వస్తున్నాను" అని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లోని టీడీపీ నాయకులను పేరుపేరునా గుర్తుంచుకోవడం, వారి సమస్యలను తెలుసుకోవడం, కార్యకర్తలతో అనుబంధాన్ని పెంచుకోవడం తన లక్ష్యమని తెలిపారు. ఆమె మాట్లాడిన తీరు చూస్తే నాన్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, బాబాయి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలకు నియోజకవర్గ ప్రజలతో ఏర్పడిన బంధాన్ని తాను కూడా కొనసాగించబోతున్నాననే స్పష్టత కనిపించింది. కూటమి ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని వైష్ణవి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి యువ నేత నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని ఆమె అన్నారు. ఇప్పటికే నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రూ.658 కోట్లతో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, రాబోయే రోజుల్లో ప్రజల ఆశీస్సులతో రూ.1000 కోట్ల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. గ్రామాలు, కాలనీలు, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, విద్యా మరియు వైద్య రంగాల్లో మరింత పురోగతి తీసుకు రావడానికి కృషి చేస్తామని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో వందకు వంద శాతం విజయమే లక్ష్యంగా టీడీపీ శ్రేణులంతా కలిసికట్టుగా పనిచేస్తాయని ఆమె స్పష్టం చేశారు.ఇకనుండి నేను క్రియాశీలక రాజకీయాల్లో ప్రజలకు,కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను" అని పేర్కొన్నారు. మొత్తానికి కోటంరెడ్డి సాయి వైష్ణవి తొలి రాజకీయ వ్యాఖ్యలతోనే నాయకత్వ లక్షణాలు, అభివృద్ధిపై అవగాహన, కార్యకర్తలపై అభిమానాన్ని స్పష్టంగా చాటుకున్నారు. నాన్నకు తగ్గ కూతురిగా నెల్లూరు రూరల్ రాజకీయాల్లో ఆమె ప్రత్యేక ముద్ర వేయబోతున్నారనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# పార్క్ ఆధునీకరణ పనులకు శ్రీకారం



**నెల్లూరు రూరల్, మే 24, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. 28వ డివిజన్‌లోని చైతన్యపురి పార్క్‌లో రూ.25 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఆధునీకరణ పనులను స్థానిక కార్పొరేటర్ చెక్క అహల్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 28వ డివిజన్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం లభించిందన్నారు. ఇప్పటివరకు డివిజన్ అభివృద్ధి పనుల కోసం రూ.2 కోట్ల 40 లక్షలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలోని 26 డివిజన్లలో 17 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పార్కుల ప్రభుత్వ భూములను కాపాడేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సుమారు రూ.300 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుంచి రక్షించేందుకు రూ.6 కోట్ల 70 లక్షల వ్యయంతో ప్రహరీ గోడలు నిర్మించామని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్లకు నెల్లూరు రూరల్ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ దొడ్డపనేని రాజా నాయుడు, కోక్లస్టర్ ఇంచార్జ్ తిప్పిరెడ్డి మమతారెడ్డి, 28వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు చెక్కా సాయి సునీల్, టిడిపి మహిళా అధ్యక్షురాలు తోట శోభారాణి, టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్‌లో నారాయణ నేత్ర జ్యోతి

**- దంత సురక్ష శిబిరాలకు విశేష స్పందన**



**నెల్లూరు రూరల్, మే 24, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 24వ డివిజన్ కల్లూరుపల్లి, హౌసింగ్ బోర్డ్ కాలనీలో నారాయణ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన"నారాయణ నేత్ర జ్యోతి - దంత సురక్ష" వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గురువారం, శుక్రవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో నారాయణ నేత్ర జ్యోతి, దంత సురక్ష వైద్య శిబిరాలు నిర్వహించబడతాయని, ప్రజలందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరాల ద్వారా ఉచిత కంటి, దంత పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందించడం, కంటి మరియు దంత శస్త్రచికిత్సలకు వైద్య సహాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. రాజకీయాల్లో సేవా దృక్పథంతో పనిచేసే నాయకులు అరుదుగా ఉంటారని, అలాంటి వారిలో మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఒకరని కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కోరిన వెంటనే నెల్లూరు రూరల్‌లో ఈ వైద్య శిబిరాలను ప్రారంభించినందుకు ఆయనకు ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సూచనల మేరకు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు నారాయణ హాస్పిటల్ కంటి వైద్య ప్రొఫెసర్ డాక్టర్ సుధా తెలిపారు. ఈ వారంలో నిర్వహించిన రెండు శిబిరాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని, స్థానిక నాయకులు, కార్యకర్తలు ప్రజలను శిబిరాలకు తీసుకువచ్చి పరీక్షలు చేయించి, అవసరమైన వారికి కళ్లద్దాలు మరియు శస్త్రచికిత్సల కోసం ఆసుపత్రితో అనుసంధానం చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కో క్లస్టర్ ఇంచార్జ్ రాఘవేంద్ర, 24వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు గుండాల రవి, గుండాల మస్తానయ్య, సలీమ్, హృదయ్ కుమార్, భాస్కర్ నాయుడు, బత్తల రాము, శేషు, కాటూరి శ్రీధర్ రెడ్డి, రామయ్య, రమేష్, చిట్టిబాబు, యాదగిరి, శ్రీకొలను శ్రీనివాసులు రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నాగభూషణం, సుధాకర్, సోలం యాదవ్, పరిమళ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా నేతను పరామర్శించిన ప్రసన్నకుమార్‌రెడ్డి



**విడవలూరు, మే 24, ప్రభాతవార్త :** మండలంలోని రామతీర్థం గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోటంరెడ్డి గోపాల్రెడ్డి ఆరోగ్య సమస్యల కారణంగా చికిత్స నిమిత్తం ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయన నివాసానికి వైకాపా రాష్ట్ర పీఏసీ సభ్యులు, మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కోవూరు నియోజకవర్గ పరిశీలకుడు కొండూరు అనిల్బాబు, పార్టీ అధ్యక్షుడు కాటంరెడ్డి నవీన్రెడ్డి, కోవూరు నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు కొండూరు లక్ష్మీనారాయణరెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనపల్లి ఉదయ్ భాస్కర్, పి. ప్రసాద్రెడ్డి, వావిళ్ల వెంకటరమణయ్య, మాజీ సర్పంచ్ కరిపింగారి శీనయ్య, పార్టీ నాయకులు కొండూరు శ్రీనివాసులు, దాసరి వెంకటేశ్వర్లు, దాసరి కరుణాకర్, రామతీర్థం గ్రామ పార్టీ అధ్యక్షుడు ప్రళయ కావేరి భాష, నెల్లూరు చెంచు రత్నం పాల్గొన్నారు.

# విషపురుగు కాటుకు గీత కార్మికుడు మృతి



**సంగం మే 24 ప్రభాతవార్త** మండలం దువ్వూరు గ్రామంలోని విషాద ఘటన చోటు చేసుకుంది. దువ్వూరు గ్రామానికి చెందిన గీత కార్మికుడు ఉప్పాల వెంకటరమణయ్య కల్లు గీసేందుకు వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు విషపురుగు కాటు వేసింది. అనంతరం గ్రామంలోనే ప్రాథమిక చికిత్స చేయించుకొని ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకున్నాడు. అయితే ఆరోగ్యం విషమించడంతో ఆదివారం బుచ్చిరెడ్డి పాళెం లోని ఒ ప్రవేటు వైద్య శాలకు తరలించారు. అక్కడచికిత్స పొందుతు వెంకటరమణయ్య మృతి చెందాడు. మృతుడికి బార్య పిల్లలున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందనలు

**నెల్లూరు, మే 24, ప్రభాతవార్త - వైద్యం** వసంతోపు సెంటర్, నెల్లూరు జనహిత వాత్సల్య చిన్నారుల వృద్ధుల ఆశ్రమం నందు విద్యనభ్యసించి మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మానవసేవయేమాధవ సేవ గ్రూపు తరుపున సభ్యుల సహకారంతో 17 మందికి ప్రోత్సాహక బహుమతులు ప్రతి ఒక్కరికి రూ.1000 వంతున నగదు, కాలేజీకు వెళ్లేందకు 17 మందికి కొత్త బ్యాగ్స్ వాత్సల్య ఆర్గనైజింగ్ సెక్రటరీ జీవీ సాంబశివరావు ఆధ్వర్యంలో జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాదర్‌వల్లి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఖాదర్ వల్లి మాట్లాడుతూ పిల్లలను ఎంతో క్రమశిక్షణగా పెంచుతూ మంచి మార్కులు సాధించేటట్లు తయారు చేస్తున్నారని, పిల్లలకు విద్యాభివృద్ధితో పాటు మంచి నడవడిక అలవరుస్తున్నారని కొనియాడారు. అనంతరం మంచి మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ, అనంతరం కరోనా టైం నుండి కంటిన్యూగా ప్రతి సంవత్సరం ప్రోత్సాహ బహుమతులకు రూ.10వేలు అందిస్తున్న అయ్యప్పనేని బాలకృష్ణారెడ్డి, రిటైర్డ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ ఉద్యోగిని, పిల్లలకు మంచి బుక్స్ అందజేసేందుకు పది వేల రూపాయలు అందజేసిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు డి.సుకుమార్‌రెడ్డి, వినీతలను, పిల్లలకు మంచి న్యూట్రిషన్ డైట్ అందజేసేందుకు రూ.10వేలు అందజేసిన రిటైర్డ్ లెక్చరర్ ఇన్ సోషల్ సైన్స్ తుపాకుల సుమతి ఎస్వీ రంగయ్య అడ్వకేట్‌ని, జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్



ఖాదర్‌వల్లి, ప్రముఖ ఆంధ్రాలజిస్ట్ డాక్టర్ సురేంద్ర రెడ్డి, హైదరాబాద్ వారు ఘనంగా సత్కరించారు. రిటైర్డ్ ఎస్సై జీవీ పుల్లారెడ్డి మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు వాత్సల్య విద్యార్థినీ, విద్యార్థులకే కేక్ అందజేశారు. రిటైర్డ్ మాస్ మీడియా ఆఫీసర్ బడితల శ్రీని వాసులు న్యూట్రిషన్ డైట్‌లో భాగంగా మంచి క్వాలిటీ కలిగిన ఖర్జూరం ప్యాకెట్లు అందజేశారు. అనంతరం విద్యార్థులకు ప్రోత్సాహక బహుతులు అందజేసేందుకు ముందుకు వచ్చిన సేవా టీం సభ్యులందరిని ఏపీ హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకరరావు, సేవా టీం నిర్వాహకులు ఆరవ పరిమళ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సేవా టీం సభ్యులు, దాతలు డాక్టర్ పి.రఘు శ్రీ చరణ్, సీనియర్ కన్సల్టెంట్ రోటోటిక్ సర్జన్ గ్యాస్ట్రో ఎంటరాలజి అయ్యప్పనేని బాలకృష్ణారెడ్డి, లలితా మాధురి, శివప్రసాద్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# సమస్యలుంటే ప్రజా వేదికకు రండి



**కొడవలూరు, మే 24, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమం ద్వారా మండల ప్రజలు నేరుగా అధికారులను కలిసి తమ సమస్యలను విన్నవించుకునే అవకాశం కల్పించబడుతుందని ఆమె తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలు తమకు సంబంధించిన అవసరమైన పత్రాలతో హాజరై, సమస్యలను స్పష్టంగా వివరించాలని సూచించారు. ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపడమే ఈ వేదిక యొక్క ముఖ్య లక్ష్యమని తహశీల్దార్ స్పష్టం చేశారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# బక్రీద్ వేళ గోరక్షణకు ప్రాధాన్యం



**విడవలూరు, మే 24, ప్రభాతవార్త :** రాబోయే బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు తహశీల్దార్ కె. చంద్రశేఖర్, స్థానిక ఎస్సై పి. నరేష్ ఆధ్వర్యంలో ముస్లిం పెద్దలతో సమావేశమై పండుగ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పండుగలు ఆనందం, సహజీవనం, సోదరభావానికి ప్రతీకలని పేర్కొన్నారు. గోమాత పట్ల ప్రత్యేక గౌరవం, కరుణ చూపాలని సూచించారు. హిందూ సంస్కృతిలో గోమాతకు విశిష్ట స్థానం ఉందని, ఆవు మన సంస్కృతి, ప్రకృతి సమతుల్యతలో కీలక భాగమని వివరించారు.మత సామరస్యాన్ని కాపాడుతూ మూగజీవాల పట్ల దయ చూపడం మానవత్వానికి నిదర్శనమని తెలిపారు. ప్రభుత్వం నిబంధనలను గౌరవిస్తూ అహింసా భావంతో పండుగను నిర్వహించాలని కోరారు. "గోరక్షణ - మన సంస్కృతి, గోసేవ - మన ధర్మం" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో టిడిపి నాయకులు పాశం శ్రీహరి రెడ్డి, సత్యవోలు సత్యం రెడ్డి, ఆర్ఐ అబ్దుల్ సలాం, ముస్లిం పెద్దలు, అధికారులు పాల్గొన్నారు.

# సచివాలయం ఎక్కడుందో తెలియని దుస్థితి..!



**విడవలూరు, మే 24 ప్రభాతవార్త :** ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి గ్రామ సచివాలయ భవనాలను నిర్మించింది. అయితే విడవలూరు మండలంలోని దంపూరు గ్రామ సచివాలయం మాత్రం అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా మారింది. సచివాలయ భవనం ఎక్కడ ఉందో తెలియక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో వివిధ సమస్యల పరిష్కారం, ధ్రువీకరణ పత్రాలు, సంక్షేమ పథకాల కోసం ప్రజలు సచివాలయానికి రావాల్సి ఉంటుంది. కానీ ఆ భవనంపై కనీసం"గ్రామ సచివాలయం" అని తెలిపే బోర్డు కూడా లేకపోవడంతో కొత్తగా వచ్చే వారు, ఇతర ప్రాంతాల ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. భవనం సచివాలయమా లేదా ప్రైవేటు భవనమా అన్న సందేహంలో పలువురు వెనుదిరిగే పరిస్థితి ఏర్పడింది. సచివాలయ భవనంపై బోర్డు ఏర్పాటు చేయడంలో కూడా అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణపై చూపాల్సిన శ్రద్ధ లేకపోవడం బాధాకరమని వారు అంటున్నారు. భవనం పరిసరాలు కూడా అపరిశుభ్రంగా ఉండటంపై గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి దంపూరు గ్రామ సచివాలయానికి స్పష్టమైన బోర్డు ఏర్పాటు చేసి, కార్యాలయాన్ని సులభంగా గుర్తించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# సమాజాభివృద్ధిలో చదువే కీలకం

**- దేవాంగ సంక్షేమం చొరవ స్ఫూర్తిదాయకం**



**కోవూరు, మే24 ప్రభాతవార్త :** సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలంటే చదువే ప్రధాన ఆయుధమని కోవూరు సీఐ వి. సుధాకర్‌రెడ్డి అన్నారు. కోవూరులోని బుద్ధి పద్మావతి కళ్యాణ మండపంలో ఆదివారం కోవూరు దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2026లో ఇంటర్, పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన దేవాంగ విద్యా కుసుమాలకు 61 మంది ప్రతిభా పురస్కారాలు, సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందనర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజం సాంకేతికతతో ముందుకు సాగుతుందని, ప్రతి విద్యార్థిని దానిని అందిపుచ్చుకుని సాంకేతికతకు అనుగుణంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. చదవు, జ్ఞానంకు మించిన ఆస్తిపాస్తులు లేవని ఇది ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలన్నారు. సమాజంలో వస్తున్న నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలనే ఆలోచన ఉంటేనే మిగతా పోటీ ప్రపంచలో విద్యార్థులు పోటీగా ఉండగలరన్నారు. బయట దొరికే ఆహార పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులు తమ బిడ్డలను గారాబంగా పెంచడం వలన భవిష్యత్తులో అనేక సమస్యలు తలెత్తే పరిస్థితి వస్తుందన్నారు. తాము కష్టపడే విధానాన్ని బిడ్డలకు తెలియపరిచినప్పుడే వారు అభివృద్ధిలో పయనించగలరన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమానికి గత సంవత్సరాలుగా శ్రీకారం చుడుతున్న దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిచ్చిక మధుసూదన్‌రావు, కార్యదర్శి భువనగిరి మల్లికార్జునను, కమిటీని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా 61 మంది ఇంటర్, పదవ తరగతి విద్యార్థులకు మెమెంటో, ప్రశంసాపత్రం, నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు దోనిపర్తి రమణయ్య, సంక్షేమ సంఘం కోశాధికారి పిచ్చిక రవి, ఉపాధ్యక్షుడు గిద్దలూరు నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు తల్లిదండ్రులు ఉన్నారు.

# కమ్యూనికేషన్ స్కిల్స్‌ను అందిపుచ్చుకోవాలి



**కోవూరు, మే24 ప్రభాతవార్త :** వేసవి సెలవుల్లో విద్యార్థులు సమయాన్ని వృథా చేసుకోకుండా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు పి. రామ్మూర్తి అన్నారు. కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఆదివారం విద్యార్థులకు ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గ్రంథ పఠనంను ఒక అలవాటుగా చేసుకోవాలన్నారు. దీని వలన విద్యార్థుల మేదస్సు మరింత పదును పెట్టే అవకాశం ఉంటుందన్నారు. ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించేందుకు కావాల్సిన మెళుకువలను చిన్నారులు ఇప్పటి నుంచే అలవాటు చేసుకుంటే భవిష్యత్తులో వారికి అది ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంగారెడ్డి, లైబ్రేరియన్ సురేంద్రరెడ్డిలు పలు సూచనలు చేశారు.

# కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధించవచ్చు



**కోవూరు, మే24 ప్రభాతవార్త :** కోవూరులోని బుద్ధి పద్మావతి కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన ఇంటర్, పదవ తరగతి విద్యార్థుల ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిచ్చిక మధుసూదన్‌రావు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా తమ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తూనే ఉన్నామన్నారు. అందరూ కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధించవచ్చని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రతిభా పురస్కారాలు అందుకుంటున్న విద్యార్థులు రానున్న రోజుల్లో వారు కూడా ఉన్నత స్థానానికి చేరుకున్న సమయంలో సంఘానికి కూడా వారు తమవంతుగా సహకరించవలసిన అవసరం ఉంటుందన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ సుధాకర్‌రెడ్డిని దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం కార్యదర్శి భువనగిరి మల్లికార్జున, ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, కోశాధికారి పి. రవి, కమిటీ సభ్యులు ఉన్నారు.

## అల్లూరులో క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**అల్లూరు, మే 24 ప్రభాతవార్త :** అల్లూరులోని వ్యవసాయశాఖ గిడ్డంగుల ఆవరణంలో ఏర్పాటు చేసిన గౌడౌన్స్ ప్రిమియం లీగ్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆదివారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి జ్యోతి ప్రజ్వళనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత చదవుతోపాటు క్రీడలకు ప్రధాన్యత ఇవ్వాలని క్రీడల వల్ల శారీరక మానసిక ఉల్లసం కలుగుతుందని జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న గోడౌన్స్ ప్రీమియర్ లీగ్‌లో 75జట్లు పోటీ పడడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం క్రీడాకారులను ఆప్యాయంగా పలకరించి టాస్ వేసి క్రికెట్ పోటీలను ప్రారంభించి క్రీడాకారులతో కలసి క్రికెట్ బ్యాట్ చేత పట్టి ఉత్సాహంగా క్రికెట్ ఆడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రేబాల శంకర్‌రెడ్డి, మేడా క్రిష్ణారెడ్డి, సామంతుల పరందామరెడ్డి, బండి శ్రీనివాసులురెడ్డి, రామిశెట్టి క్రిష్ణ చైతన్య, పెనముల్లి శ్రీనివాసులురెడ్డి, బిట్రగుంట వెంకటేశ్వర్లురెడ్డి, ఏలూరు సుధాకరరెడ్డి, కలికి శేఖర్‌రెడ్డి, బిట్రగుంట వెంకటతచైన్నరెడ్డి, పాశం దయాకర్, నజీర్‌బాష, షేక్ ఇస్మాయిల్, ఖదీర్, కావలి జగన్, చెంతాటి రాజశేఖర్‌బాబు, కావలి క్రిష్ణ, గంగపట్నం సోమయ్య, కావలి వెంకయ్య అంబటి రాజేంద్ర, ఎందటిహరిక్రిష్ణ, ఏరాసు మురళి, జనసేన మండలఅధ్యక్షులు కార్తీక్, శర్మ తదితరులు పాల్గొన్నారు.

## కావలి డిఎస్‌పిని కలిసిన గౌడ సంఘం నేతలు



**కావలి, మే 24 ప్రభాతవార్త :**డిఎస్‌పిగా నూతన బాధ్యతలు చేపట్టిన వాకా వెంకటరమణకుమార్‌ని కావలి డివిజన్ గౌడ్ సంఘం అధ్యక్షులు పంది పెనుగొండయ్య గౌడ్ ఆధ్వర్యంలో కావలి డివిజన్ గౌడ్ సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి దుశ్శాలవాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ అధ్యక్షుడు తుళ్ళూరు శ్రీనివాసులు గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఉపాల శ్రీనుగౌడ్, కావలి డివిజన్ ప్రోగ్రాం కన్వీనర్ జంపాని వంశీగౌడ్, కావలి రూరల్ అధ్యక్షుడు తుళ్లూరు వెంకట రమణయ్య గౌడ్, పట్టణ కార్యదర్శి తాత వెంకటేశ్వర్లు గౌడ్, బలసాని కళ్యాణ్‌గౌడ్, పరుచూరి మాలకొండరావుగౌడ్, సతీష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## చికెన్ వేస్టు తరలిస్తున్న మినీ వ్యాన్ స్వాధీనం



**మనుబోలు మే 24 ప్రభాతవార్త :** మనుబోలు మండల పరిధిలోని జాతీయ రహదారిపై చవటపాళెం క్రాస్‌రోడ్డు వద్ద ఆదివారం తెల్లవారు జామున పోలీసులు చికెన్ వ్యర్థాలను తరలిస్తున్న మినీ లారీని స్వాధీనం చేసుకున్నారు. చెన్నై నుండి కోవూరు మండలం గుమ్మళ్ళ దిబ్బలోని చేపల చెరువుకు చికెన్ వ్యర్థ పదార్థాలను లారీలో తరలిస్తున్నారు. హైవేపై గస్తీ తిరుగుతున్న పోలీసులు లారీని ఆపి పరిశీలించగా అందులో వేస్టు ఉండడంతో లారీని స్వాధీనం చేసుకున్నారు.

## కావలిలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం



**కావలి, మే 24 ప్రభాతవార్త :** ఈనెల 22నుండి జూన్ 20వ తేది వరకు 36రోజులు పాటు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ ఆదేశాల మేరకు ఆదివారం స్థానిక ఉదయగిరి రోడ్డు, విట్స్ కళాశాల పక్కన ఉన్న క్రికెట్ గ్రౌండ్ రోడ్డు మధ్యలోని పెద్ద పవని రోడ్డు నందు ఆపరేషన్ క్లీన్‌స్వీప్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి రోడ్డును అక్కడి పరిసర ప్రాంతాలను శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ సెక్రటరీలు, సిబ్బంది, క్రికెట్ ఆడు విద్యార్థిని, విద్యార్థులు, వార్డు ప్రజలు, నాయకులు పాల్గొనడం జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌కి గాయాలు



**మనుబోలు మే 24 ప్రభాతవార్త :** నెల్లూరు నుండి చెన్నై వెళుతున్న లారీ ముందు వెళుతున్న లారీని వెనుక నుండి ఢీకొనడంతో డ్రైవర్‌కు తీవ్రగాయాలు అయ్యాయి. ఈ సంఘటన మనుబోలు మండల కోండూరు సత్రం సమీపంలో జాతీయ రహదారిపై ఆదివారం చోటు చేసుకుంది. కృష్ణపట్నం పోర్టు నుండి ముందు వెళుతున్న లారీ సడన్‌గా ఆగడంతో ఆదే మార్గంలో నెల్లూరు నుండి వెనుక వస్తున్న లారీ వేగంగా ఢీకొంది. దీనితో లారీ ముందుబాగా నుజ్జునుజ్జుగా మారింది. డ్రైవర్‌కు తీవ్ర గాయాలైనవిజ చికిత్స నిమిత్తం గూడూరు తరలించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేసి కేసు నమోదు చేస్తున్నారు.

## కావలి మూడవ క్లస్టర్ సన్నాహక సమావేశం



**కావలి, మే 24 ప్రభాతవార్త :** ఈనెల 27, 28వ తేదీలలో జరుగు మహానాడు వర్చువల్ కార్యక్రమం కావలి పట్టణం మూడవ క్లస్టర్‌లో జరుగు కార్యక్రమానికి సంబందించిన సన్నాహక సదస్సును ఆదివారం స్థానిక ఏవీఎస్ కళ్యాణ మండపం నందు కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ఆదేశాలతో పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిశోర్‌బాబు సూచనలతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మూడవ క్లస్టర్‌కు సంబంధించి 9వార్డుల నుండి టిడిపి నాయకులు హాజరై తమ అభిప్రాయాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు బూతు కన్వీనర్లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు పాల్గొని హైబ్రిడ్ విదానంలో జరుగు మహానాడు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మూడువ క్లస్టర్ ఇన్‌చార్జ్ గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, కోక్లస్టర్ ఇన్‌చార్జ్ అమర వేదగిరి సుబ్బరాయుడుగుప్త, టిడిపి నాయకులు ఎస్ఎంఎ నాయుడు, నున్న మురళి, రాయిపాటి దిలీప్‌కుమార్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలువురి బౌతిక కాయాలకు నివాళులర్పించిన ఎమ్మెల్యే



**కావలి, మే 24 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని బృందావనం కాలనీలో నివాసం ఉన్న తుమ్మపూడి చెంచయ్య పుల్లారెడ్డినగర్‌లో నివాసం ఉన్న పున్నం పార్థసారథరెడ్డిలు మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకొన్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ఆదివారం వారి నివాసాలకు వెల్లి వారి పార్థీవదేహాలను సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలియజేసి వారికి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇద్దరి మృతి తమకు వ్యక్తిగతంగా బాధకలిగించిందన్నారు. వారి కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అభిమానులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## ఈదూరు రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**ముత్తుకూరు, మే 24, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో వెలసిన ఆంజనేయస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు చివరి రోజు భాగంగా ఆదివారం ఈదూరు రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆయన వెంట బొలిగర్ల శ్రీనివాసులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక గూడూరు హాషిమ్ బాబా దర్గా

– ఘనంగా గంధమహోత్సవం – ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న మత గురువులు



**గూడూరు, మే 24, ప్రభాతవార్త:** పట్టణంలో వెలసి ఉన్నటువంటి హాజరత్ సయ్యద్ హాషిమ్ హుస్సేనీ జాఫర్ మస్తాన్ ఔలియా వారి గంధ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో మత గురువుల ప్రత్యేక ప్రార్థనలతో పూలు విద్యుద్దీప అలంకరణలతో నందలూరు ఫకీర్ల జరబు విన్యాసాలతో శనివారం రాత్రి జరిగింది. ఈ గంధ మహోత్సవానికి గూడూరు పట్టణానికి చెందిన వారే కాకుండా తమిళనాడు, తెలంగాణ నుండి కూడా భక్తులు విచ్చేశారు దర్గా వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు రియాజ్ అహ్మద్ సారధ్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు చేశారు. ముందుగా అధ్యక్షులు రియాజ్ అహ్మద్ ఇంటి నుండి గంధాన్ని ఊరేగింపుగావించి దర్గా వద్దకు చేర్చి ప్రత్యేక ప్రార్థనలు మత గురువుల ప్రార్థనల అనంతరం గంధాన్ని హజ్రత్ వారి సమాధికి లేపనం చేశారు దర్గా పెద్ద ముజావర్ మగ్దూమ్ ప్రత్యేక దువా ఫాతేహా జరిపిన అనంతరం దర్గా ఆవరణంలో వజ్రాల తాహిర్ ఫ్రూట్ మర్చంట్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా దర్గా కమిటీ అధ్యక్షులు రియాజ్ అహ్మద్ గౌరవ అధ్యక్షులు లయన్ షేక్ రియాజ్ అహ్మద్‌లు మాట్లాడుతూ మత సామరస్యానికి నిదర్శనం గూడూరు గంధమహోత్సవం అని అన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ దర్గాను సందర్శించుకుంటూ ఉంటారని ఒకరికొకరు సోదర భావంతో కలిసి మెలసి గంధమహోత్సవంలో పాల్గొంటారని ఆనందం వ్యక్తం చేశారు, దర్గాకు విచ్చేసినటువంటి ప్రతి ఒక్కరూ క్షేమంగా వారి వారి ఇళ్లకు వెళ్లాలని వారు అనుకున్నవి అల్లాహ్ దయవలన నెరవేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. దర్గా ముజావర్ మత గురువు మగ్దూమ్ అలీషా చిష్టి ఉల్ ఖాదరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గూడూరు పట్టణంలో హజరత్ సయ్యద్ హాషిమ్ హుస్సేనీ బాబా వారి దర్గా నందు బక్రీద్ మాసంలో హజరత్ సయ్యద్ హాషిమ్ హుస్సేని బాబా వారి గ్రంథం జరుగుతుందని ఈ గంధమహోత్సవానికి దర్గా కమిటీ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్, గౌరవ అధ్యక్షులు లయన్ షేక్ రియాజ్ అహ్మద్‌ల సూచనల మేరకు కమిటీ సభ్యుల పర్యవేక్షణలో భక్తుల నడుమ అత్యంత భక్తి శ్రద్దలతో గంధ మహోత్సవం జరిగిందని ముఖ్యంగా మిత్రుడు తాహిర్ పండ్ల వ్యాపారి వారికి దర్గా కమిటీ తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షులు రియాజ్ అహ్మద్,లయన్ రియాజ్ అహ్మద్, మగ్దూమ్, ఇలియాజ్ అహ్మద్, హాఫీజ్ అహ్మద్, షానవాజ్, షిరాజ్ అహ్మద్, షబ్బీర్, యస్దాని, సందాని బాష, గోల్డెన్ గౌస్, సైదులు, మత గురువులు మగ్దూమ్ అలీషా చిష్టి ఉల్ ఖాదరి, ఖదీర్ అలీ షా చిష్టి ఉల్ ఖాదరి, దిల్దార్ అలీషా బాసిత్ తమిళనాడు, మజహర్ అలీషా అబ్దుల్లా,గౌస్ మస్తాన్ ఖాదరి,రహమాన్ అలీషా తిరుపతి, ఫర్మాన్ అలీ షా, సలీం చిష్టి, నూర్ అలీ షా, హైదర్ అలీ షా, అబ్దుల్లా, నసీర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత



**గూడూరు, మే 24, ప్రభాతవార్త :** ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక కార్యక్రమాలు ప్రవేశ పెట్టారని ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సహకరించాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కోరారు. గూడూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ తన నివాసం నుండి సైకిల్ తోక్కుతూ బస్టాండ్‌కి చేరుకున్నారు. బస్టాండ్ పరిసరాలను శుభ్రం చేశారు. స్థానికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ మే 23 నుండి నెలరోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం జరుగుతుందని బహిరంగ ప్రదేశాలలో మూత్ర విసర్జన, కిల్లీలు నమిలి రోడ్డుపై ఉమ్మి వేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజల ఆరోగ్య సంరక్షణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ప్రాధాన్యత ఇచ్చి ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ప్రజలందరూ సహకారం అందించి క్లీన్ గూడూరుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు నాయకులు శ్రీనివాసులు, మనీ, ప్రణీత్ యాదవ్, ఓం, సుమన్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## విందూరులో బడి పిలుస్తుంది

– ప్రభుత్వ పాఠశాలల పై అవగాహన



**గూడూరు రూరల్, మే 24, ప్రభాతవార్త :** గూడూరు మండల పరిధిలోని విందూరు గ్రామంలో బడి పిలుస్తోంది ఎన్రోల్మెంట్ డ్రైవ్‌లో భాగంగా విందూరు క్లస్టర్ పరిధిలోని మోడల్ ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులను కలసి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు ప్రభుత్వం అందిస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం దూర ప్రాంతాలనుంచి పాఠశాలకు వస్తున్నటువంటి విద్యార్థులకు అందజేస్తున్న ట్రాన్స్పోర్ట్ అలవెన్స్ వివరాలను ఇంటింటికీ తిరుగుతూ తెలియచేశామన్నారు. తమ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్చడం, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న తమ విద్యార్థులను ఆరు మందిని ప్రభుత్వ పాఠశాలలకు చేర్చుతామని అంగీకారం తెలియజేస్తూ అంగీకార పత్రం మీద సంతకం చేసి ఉపాధ్యాయులకు అందజేసారు. ఇది చాలా ఆహ్వానించదగిన శుభపరిణామం ఈ సందర్భంగా క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు మోడల్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అభినందించినట్లు మండల విద్యాశాఖ అధికారి డి. రవీంద్ర బాబు తెలిపారు.

## రాజ్యసభ పిటీషన్స్ కమిటీ సభ్యునిగా బిఎంఆర్ నియామకం

**కావలి, మే 24 ప్రభాతవార్త :** రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు యాదవ్(బిఎంఆర్)ని రాజ్యసభ పిటిషన్స్ కమిటీ సభ్యునిగా నియమిస్తూ రాజ్యసభ ఛైర్మెన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 20వ తేది నుంచి అమల్లోకి వచ్చే విధంగా కమిటీని పునర్వవస్తీకరించినట్లు పార్లమెంటరీ బులెటిన్‌లో వెల్లడించడం జరిగింది. ఈకమిటీకి రాఘవ్ చద్దా ఛైర్మెన్‌గా నియమితు లయ్యారు.



దేశవ్యాప్తంగా ప్రజల నుంచి వచ్చే వినతులు, ప్రజాసమస్యలు, పాలనాపరమైన అంశాలపై పరివీలన చేసి సంబంధిత శాఖలకు సూచనలు చేసే కీలక బాధయతలను ఈ కమిటీ నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా బీద మస్తాన్‌రావు యాదవ్ మాట్లాడుతూ తనను రాజ్యసభ పిటిషన్స్ కమిటీ సభ్యునిగా నియమించినందుకు భారత ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మెన్ రాధాక్రిష్ణన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, తనపై నమ్మకం ఉంచి ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూ మార్గనిర్దేశనం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారాలోకేష్‌కి ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. ప్రజల సమస్యలను పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్ళి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ముఖ్యంగా ఏపి రాష్ట్ర అభివృద్ధి ప్రజాసంక్షేమం మరియు వెనుకబడిన వర్గాల సమస్యల పరిష్కారానికి కమిటీ వేదికగా తనవంతు కృషి కొనసాగిస్తానని తెలిపారు.

## గ్రంథాలయ వేసవి శిబిర కార్యక్రమం ద్వారా ఎంతో ప్రయోజనం



**వింజమూరు, మే24, ప్రభాతవార్త :** గ్రంథాలయ వేసవి శిబిర కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఎంతో ప్రయోజనకారిగా మారింది. వింజమూరులోని గ్రంథాలయ శాఖ అధికారి జ్యోతి కొండయ్య ఆధ్వర్యంలో ఏప్రిల్ 28 నుండి జూన్ 6 వరకు జరిగే వేసవి శిబిర కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరమైన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ప్రభుత్వం ఉద్దేశించిన పుస్తక పఠనం కథలు చెప్పించడం చదివించడం పుస్తక సమీక్ష చేయించడం చిత్రలేఖనం ప్రాక్టీసన చేయించడం అలాగే పేపర్ ఆర్ట్స్ స్పోకెన్ ఇంగ్లీష్ చదరంగం క్యారమ్స్ యోగా డాన్స్ కార్యక్రమాలలో శిక్షణ ఇప్పించడంలో ముందులో ఉన్నారు. కొండయ్య నిరంతరం విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేసే వ్యక్తిగా ప్రశంసలు పొందుతున్నారు. విద్యార్థులకు పుస్తక కథనం వలన పుస్తకాలను చదవడం భాషను అభ్యసించడం జరుగుతుందని అలాగే సమీక్ష చేయించడం అంటే ఆ పాఠ్యాంశంలో ఉన్న అంశాలలో ఉన్నటువంటి సారాంశాన్ని ఏ విధంగా ఉంది ఎలా ఉపయోగపడుతుంది అనే అంశాన్ని తెలుసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే చిత్రాలను గీయడం ఇప్పటి నుండి అలవాటు పడితే భవిష్యత్తులో మంచి మంచి ఉన్నతమైన బొమ్మలను గీయడం అలవాటు పడుతుందన్నారు. అలాగే ఇంగ్లీష్ భాషలో చిన్న చిన్న పదాలను ఎలా పలకాలో ఎలా రాయాలో అలవడుతుందని తెలిపారు. అదే విధంఆ సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా డాన్స్ ఇతర కార్యక్రమాలను వారిచే చేయించి వాటి పట్ల అభివృద్ధిని పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. అలాగే మానవ మేధస్సుకు ప్రశాంతతను చేకూర్చే యోగా ధ్యానము ఎలా చేయాలో ఏ విధంగా చేస్తే ఫలితాలు వస్తాయో తెలియజేయడంలో కృషి చేశారు. కార్యక్రమాలు అన్నింటి వల్ల విద్యార్థులలో ఒక విధమైన జిజ్ఞాస తపన ఏర్పడుతుందని ఆయన తెలిపారు. కాబట్టి ప్రభుత్వం నిర్దేశించిన అన్ని కార్యక్రమాలను సక్రమంగా సకాలంలో నిర్వహిస్తూ వస్తున్నట్లు అయిందని తెలిపారు. గ్రంథాలయాలు, దేవాలయాలుగా ఉంటూ ఎంతో మంది విద్యార్థులకు యువతకు ఎంతో సహాయకారిగా ఉంటున్నాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలు ఉపయోగించుకుని తమ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని ఆయన తెలిపారు.

## నేటి నుంచి రోహిణి కార్తె ప్రారంభం

– రోళ్లు పగిలే ఎండలే ఎండలు






**కోట, మే 24 ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా భానులు భగభగమంటున్నాడు. ఇప్పటికే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేడి గాలుల కారణంగా ఉదయం రాత్రి తేడా లేకుండా ప్రజలు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. భారత వాతావరణ శాఖ ప్రజలను అప్రమత్తం చేసేందుకు ఆధునిక సాంకేతికతతో సమాచారం చేరవేస్తుంది. ఎండ వేడిని సూచిస్తూ హెచ్చరికలను నేరుగా చరవాణికి పంపిస్తుంది. ఎండ వేడి ఎక్కువగా ఏ సమయంలో ఉంటుంది, తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తూ సందేశాలను పంపుతుంది. మీ ప్రాంతంలో ఎండలు, వేడిగాలులు వీచే అవకాశం ఉంది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల మధ్య బయటకు వెళ్లవద్దని సూచిస్తుంది. నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్ల తాగాలని, అస్వస్థతగా ఉంటే వైద్య సహాయం పొందాలని పేర్కొంటుంది. నేటి నుంచి రోహిణి కార్తె ప్రారంభమై జూన్ 8వ తేదీ వరకు కొనసాగుతుంది. ఈ రోజుల్లో రోళ్లు పగిలే ఎండలు ఉంటాయని పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో శరీరాన్ని డిహైడ్రేట్ చేసే మద్యం, కాఫీ,టీ లాంటివి నివారించాలి. నీరు ఎక్కువగా తాగాలి. ఇంట్లో తయారు చేసిన లస్సీ, నిమ్మకాయ నీరు, మజ్జిగ లేదా కొబ్బరి నీరు, ఓఆర్ఎస్ ద్రావణాన్ని తరచూ తీసుకోవాలి. ఎండలో తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సివస్తే గొడుగు,టోపీ, సన్‌గ్లాస్ ధరించాలి. తేలికపాటి లేతరంగు కాటన్ దుస్తులను ధరించడం మేలు.

## వారం వ్యవధిలో మూడో'సారీ'



**కోట, మే 24 ప్రభాతవార్త :** ప్రభుత్వరంగ చమురు సంస్థలు వారంరోజుల వ్యవధిలో మూడోసారి పెట్రోల్, డీజిల్ ధరలను పెంచాయి. లీటర్ పెట్రోల్‌పై ఈ నెల 15న రూ.3.39, 19న 88 పైసలు, తాజాగా శనివారం 99 పైసలు చొప్పున పెంచడం గమనార్హం. లీటర్ ధర రూ. 114 దాటింది.దశల వారీగా.అమెరికా, ఇజ్రాయిల్, ఇరాన్ యుద్ధం ప్రభావంతో భారతదేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు వేగంగా పెరుగుతున్నాయి. ఒకేసారి ధరలు పెంచితే ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందని కేంద్రప్రభుత్వం భావించింది. అందుకే దశలవారీగా కొద్దికొద్దిగా ధరలు పెంచుతుండటం గమనార్హం. లీటర్ పెట్రోల్, డీజిల్ ధరలు రూ.150కి పైగా చేరుతాయని పెట్రోలియం డీలర్లు అంచనా వేస్తున్నారు. ఇదే సమయంలో డీలర్లకు పెట్రోల్, డీజిల్ సరఫరాలో చమురు సంస్థలు ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. డీలర్ల వద్ద నిల్వలు, రోజువారీ విక్రయాలను ఆన్‌లైన్లో పరిశీలిస్తూ అందుకు అనుగుణంగా ఆయా బంకులకు ఒకరోజు ముందు ఇంధనం సరఫరా చేస్తున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల ప్రభావం, నిత్యావసర సరుకులు సహా మార్కెట్లో అన్ని రకాల వస్తువుల ధరలపై పడుతుంది. వినియోగదారుల ఇంటి బడ్జెట్ క్రమేణా పెరుగుతుందని ఆందోళన చెందుతున్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

– మండల వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించిన పోలీసులు



**తోటపల్లి గూడూరు, మే 24, ప్రభాతవార్త :** మండల వ్యాప్తంగా ఆదివారం పోలీసులు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. కోడూరు పంచాయతీ మహాలక్ష్మీపురం సెంటర్, నరుకూరు సెంటర్‌తో పాటు కొత్తకోడూరు బీచ్ ప్రాంతం సహా పలు ప్రాంతాల్లో స్థానిక ఎస్సై వీరేంద్రబాబు ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అలాగే హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపవద్దని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వాహనదారులకు సూచించారు. సెలవు దినం కావడంతో కొత్తకోడూరు బీచ్‌కు అధిక సంఖ్యలో ప్రజలు రావడం దృష్ట్యా పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. త్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడవద్దని ఎస్సై వీరేంద్రబాబు వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.ప్రజల భద్రతే లక్ష్యంగా మండల వ్యాప్తంగా ఈ తరహా ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు.

## ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం



**నెల్లూరు అగ్రికల్చర్, మే 24, ప్రభాతవార్త :** జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశాల మేరకు 118- నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని 01-07-2026గా నిర్ణయించడం జరిగిందని ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, నెల్లూరు ఆర్డీవో ఎన్ఎస్ అనూష ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ విషయాలను గుర్తుంచుకోవాలని తెలిపారు. ఇందులో భాగంగా ఎస్ఐ ఆర్ నిర్వహణకు కార్యచరణను ప్రకటించడం జరిగింది. ముద్రణ, శిక్షణ 05-06-2026 నుండి 14.06.2026 వరకు ఓటర్లను నమోదు చేయుటకు బీఎల్ఓలు ఇంటింటి సందర్శన 15.06.2026 నుండి 14.07.2026 రేషనలైజేషన్ ఆఫ్ పోలింగ్ స్టేషన్స్(కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు) 14.07.2026 ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ 21.07.2026 క్లెయిములు, అభ్యంతరాలు దాఖలు చేయు కాలపరిమితి 21.07.2026 నుండి 20.08.2026 వరకు నోటీసు దశ మరియు అభ్యంతరాల పరిష్కారం 21.07,2026 నుండి 18.09.2026 వరకు తుది ఓటర్ల జాబితా ప్రచురణ 22.09,2026 అలాగే 10.06.2026 నుండి 13.06,2026 వరకు రాజకీయ పార్టీలు గుర్తించిన బీఎల్ఓలకు ఎస్ఐఆర్ పై అవగాహన , శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆర్డీవో ఓ ప్రకటనలో తెలియజేశారు.

## వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ



**ఉదయగిరి, మే 24, ప్రభాతవార్త :** ప్రజా వైద్యులు సైన్సు ఉద్యమ నాయకులు సారా వ్యతిరేక ఉద్యమ నాయకులు జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపకుల్లో ఒకరు అయిన స్వర్గీయ డాక్టర్ జి.విజయ్ కుమార్ 11వ వర్ధంతి సందర్భంగా ఉదయగిరిలో వర్ధంతి పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. డాక్టర్ విజయ్ కుమార్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన నెల్లూరులోని టౌన్ హాల్ నందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో నాటక ప్రదర్శన , 27వ తేదీ టౌన్ హాల్ నందు జ్యోతిరావుపూలే జీవిత చరిత్ర నాటక ప్రదర్శన, 28వ తేదీ గౌతమ బుద్ధుని జీవిత చరిత్ర నాటక ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. ఈ ప్రదర్శనను వేలాది మంది వచ్చి తిలకించి విజయవంతంచేయాల్సిందిగా వారు కోరారు. అదే విధంగా ఈ ట్రస్టు ఆధ్వర్యంలో 26వ తేదీ సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నారని ఎగ్జిబిషన్‌ను విద్యార్థినీ, విద్యార్థులు ఎక్కువ మంది సందర్శించి విజయవంతం చేయాల్సిందిగా కోరారు. అదే విధంగా 28వ తేదీ ట్రస్టు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నారని ఎక్కువ మంది రక్తదానం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. అదే విధంగా నెల్లూరు హాస్పిటల్ నుండి టౌన్ హాల్ వరకు డాక్టర్ విజయ్ కుమార్ చిత్రపటం ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని ఈ ర్యాలీలో ఎక్కువ మంది పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు డాక్టర్ గౌస్ భాషా, జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు గాజులపల్లి రామిరెడ్డి, షేక్ దస్తగిరి అహ్మద్, ఎంఏ సలీం తదితర జనవిజ్ఞాన వేదిక నాయకులు పాల్గొన్నారు.

## చేజర్ల సుబ్బారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మండల వైఎస్సార్‌సీపీ నాయకులు



**ఉదయగిరి, మే 24, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు, మాజీ సొసైటీ ప్రెసిడెంట్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులైన చేజర్ల సుబ్బారెడ్డిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు ఆయనకు ఉదయగిరి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. చేజర్ల సుబ్బారెడ్డి గతంలో వైఎస్సార్ మండల పరిషత్ అధ్యక్షులుగా పార్టీకి వెన్నుదన్నుగా నిలబడి సేవలందించారని అదే విధంగా పేద ప్రజల వివాహాలకు ఆర్థికంగా చేయూతనిచ్చారని వివిధ వర్గాల ప్రజలకు హితోదికంగా చాలా ఆర్థికంగా సహాయం చేసినటువంటి చరిత్ర ఉందని అటువంటి వ్యక్తికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పదవి రావడం ఆనందదాయకమని పార్టీ కూడా ఉదయగిరి నియోజకవర్గంలో బలపడుతుందని అదే విధంగా ఉదయగిరి నియోజకవర్గ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా కే.నారాయణరెడ్డిని నియమించడం సంతోషదాయకమని ఆయనకు కూడా ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ఉదయగిరి పట్టణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ దస్తగిరి అహ్మద్, ఉదయగిరి మండల యూత్ వింగ్ కన్వీనర్ షావుకారు ఎంఏ సలీం, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ షంషీర్, టింకర్ బాబు, ఎస్సీ సెల్ మండల నాయకులు ఉన్న మోదుల గురవయ్య, కన్నె మరకల పెంచలయ్య, రాజా నానాజీ గోవిందు, ఏడుకొండలు, సురేష్, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు లక్కినేని అశోక్ కుమార్, లక్కినేని సామ్రాట్, బీసీ సెల్ నాయకులు మట్ల హరి, గోగుల రామయ్య, ఆవుల రామయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు గాజులపల్లి రామిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బక్రీద్ పర్వదినాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి



**కోవూరు, మే24 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో మే 28 న నిర్వహించనున్న బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం మండలంలోని ముస్లిం మత పెద్దలు , మసీదు నిర్వాహకులతో కోవూరు సీఐ వి. సుధాకర్‌రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూముస్లింలు ఈపర్వదినాన్ని ప్రశాంతమైన వాతా వరణంలో జరుపుకోవాలన్నారు. ప్రస్తుతం సోషల్ ఈమడియాలో హిందువులకు పవిత్రమైన ఆవును వధించి దానిని కుర్బానిగా అందిస్తారనే వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో దీనిపై ముస్లిం మత పెద్దలు కూడా పూర్తిస్థాయిలో సహకరించా లన్నారు. ఎవరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ పర్వ దినాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.ఎస్సై ముత్యాలరావు, ముస్లిం మత పెద్దలు , మసీదు నిర్వాహకులు ఉన్నారు.

## గ్రామ దేవత రాపూరమ్మకు నెల పోంగళ్ళు

**రాపూరు,మే24ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరు గ్రామ దేవత శ్రీ రాపూరమ్మ తల్లికిఆదివారం నెల పోంగళ్ళు పెద్ద ఎత్తున నిర్వహించారు. గత నెలలో అమ్మవారికి కోలుపు కార్యక్రమం నిర్వహించారు. కోలుపు ముగిసి నెల రోజులు గడిచిన కారణంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున నెల పోంగళ్ళు అమ్మవారి ఆలయంలో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకంగా అభిషేకం, పూలాంగి సేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.



















## విద్యార్థి దశ నుంచే లక్ష్యంతో ఉన్నత శిఖరాలు

### కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూర కలెక్టరేట్, మే 24, ప్రభాతవార్త** జీవితం వేరు..జీవనం వేరనీ.. నైతిక విలువలతో తల్లి దండ్రలు కన్నకలలు లక్ష్యంతో సాకారం చేసుకోవాలని జిల్లాలో పదో తరగతిలో ప్రతిభ కనబరిచి మైనారిటీ విద్యార్థులకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచించారు.జిల్లా ముస్లిం మెనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెల్లూరులోని జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆదివారం పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మైనార్టీ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మెన్ షేక్ అబ్దుల్ అజీజ్, నగర మేయర్ దేవరకొండ సుజాతతో కలిసి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ముఖ్య అథిదిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ప్రతిభ కనబరిచి విద్యార్థులకు ప్రోత్సహకాలు అందించడం శుభ పరిణామన్నారు..పేద విద్యార్థులకోసం తాము విపిఆర్ విద్యఫౌండేన్ పేరుతో ఉచితంగా విద్య అందజేస్తున్నామన్నారు.తమ విద్యాసంస్థలో ఓ ఆటో డ్రైవర్ కుమార్తె ఆరో తరగతిలో చేరి నేడు పదో తరగతిలో 596 మార్కు సాధించిందనితెలిపారు.మనో ధైర్యంతో ఆత్మవిశ్వాసంతో ఉన్నత శిఖరాలు అందుకోవాలన్నారు ..సోషల్ మీడియాను మంచిగా ఉపయోగించుకొని, ఉజ్వల భవిష్యత్తు అందుకోవాలని ఆకాక్షించారు.దేశానికి ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు.నెల్లూరు కార్పోరేషన్ కమిషనర్ నందన్, జిల్లాముస్లిం మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు..




## సత్యవేడు నియోజకవర్గ పరిశీలకులుగా మల్లిశెట్టి

**కావలి, మే 24 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ పరిశీలకులుగా కావలి టిడిపి సీనియర్ నాయకులు మలిశెట్టి వెంకటేశ్వర్లును టిడిపి అధిష్టానం నియమించింది. మల్లిశెట్టివెంకటేశ్వర్లు ప్రస్తుతం రాష్ట్ర కార్యానిర్వాహక కార్యదర్శిగా కూడా విదులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మలిశెట్టి వెంకటేశ్వరుల మాట్లాడుతూ టిడిపి అధినాయకత్వం నాపై నమ్మకం ఉంచి నన్ను సత్యవేడు నియోజకవర్గ పరిశీలకులుగా నియమించిన టిడిపి జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర విద్యా ఐటిశాఖ మంత్రి నారాలోకేష్ బాబుకు,టిడిపి రాష్ట్ర అధ్యక్షుడుపల్లా శ్రీనివాసరావుకు ధన్యవాదాలు తెలిపారు. అలానే నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టు కుంటా నని తెలిపారు .ఈ సందర్భంగా పలువురు హర్షం వ్యక్తంచేసి మలిశెట్టికి అభినందనలు తెలిపారు.






## చెస్ పోటీలు ఆత్మవిశ్వాసానికి ఆత్మ గౌరవానికి ప్రతీక

### ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, మే 24, ప్రభాతవార్త-వైద్యం :** చెస్ పోటీలు ఆత్మవిశ్వాసానికి ఆత్మ గౌరవానికి ప్రతీక అని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు..జాతీయ అంధుల సమాఖ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో నెల్లూరులోని బివినగర్‌లో తరిమళ్ల నాగిరెడ్డి స్కూలు నందు మూడో రాష్ట్ర స్థాయి చెస్ సెలక్షన్స్ ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ముఖ్యఅథిదులుగా పాల్గొన్నారు..ఈ సందర్భంగా వారు విజేతలకు బహు మతి ప్రధానం చేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులు తమ అంథత్వా న్ని మర్చిపోయి జీవితంలో ఎన్నో గొప్ప విషయాల్లో ముందుకు సాగుతూ ఎంతో ఆత్మవిశ్వాసంతో ఏ పనైనా చేయగలవని మనోధైర్యంతో ముందడుగులు వేస్తున్న క్రీడాకారులకు నా అభినందనలు తెలుపుతున్నా మన్నారు.. వారి జీవితాల్లో వెలుగులు నింపుకోవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు చేయూతను అందించడం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లక్ష్యం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను ఎప్పుడు కూడా తమ విపిఆర్ ఫౌండేషన్ ప్రోత్సహిస్తూనే ఉంటుందన్నారు. చెస్ పోటోల్లో గెలుపొందిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలుపుతున్నమన్నారు.. గెలుపు ఓటమిలతో తావు లేకుండా చెస్ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వ హించిన జాతీయ అంధుల సమాఖ్య సభ్యులకు అభినందనలు తెలుపుతున్నామన్నారు..

## వడదెబ్బకు.. తడబడొద్దు ; డాక్టర్ నాగరాజు



**కోట, మే 24 ప్రభాతవార్త** భానుడి భగ భగలకు రికార్డు స్థాయిలో గరిష్ట ఉష్ణోగ్ర తలు నమోదవుతున్నాయి.మరోవైపు వడగాలులు మంట పుట్టిస్తున్నాయి. దీంతో వడదెబ్బకు గురై మృత్యువాత పడు తున్నారు. ఇటీవల కోట మండలం గూ డలి గ్రామంలో యల్లసిరి వెంకటేశ్వర్లు వడదెబ్బకు గురై మృత్యువాతపడ్డారు. ఈ నేపథ్యంలో వడదెబ్బ నివారణ చికిత్సలు, జాగ్రత్తలు, సూచనలను కోట మండలం చిట్టేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నాగరాజు వివరించారు.

**వడదెబ్బ లక్షణాలు :** చెమట, వికారం, వాంతులు, చర్మం వేగబడటం, వేగవంతమైన శ్వాస, గుండె ఎక్కువగా కొట్టుకోవడం, తలనొప్పి వంటివి ఉంటాయి. మానసిక ప్రవర్తనలో మార్పు వస్తుంది. శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా 104 ఎఫ్ కంటే పెరగడం ప్రమాదకర పరిస్థితి. ఈ సమయంలో శరీరంలో వేడిని నియంత్రించే విధానం విఫలమై ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడుతుంది. జీవ రసాయన విధులు సక్రమంగా జరగకపోవడం, తీవ్రమైన డిహైడ్రేషన్‌కు దారితీయవచ్చు. రోగి మూర్ఛ, అపస్మారక స్థితికి గురికావచ్చు.

**సకాలంలో చికిత్స :** వడదెబ్బకు గురైతే సరైన సమయానికి చికిత్స అందించాలి. లేకపోతే కీలకమైన అవయవాలు వైఫల్యం చెందుతాయి. వైద్యుల వద్దకు తరలించాలి. తడి లేదా చల్లని నీటిలో ముంచిన వస్త్రంతో శరీరాన్ని పదేపదే తుడవాలి. ఫ్యాన్ కింద పడుకోబెట్టి దుస్తులను వదులు చేయాలి. రోగి స్పృహలో ఉంటే ప్రతి గంటకు ఒకసారి చల్లని నీరు, మజ్జిగ లేదా ఓఆర్ఎస్ తాగించాలి. ఒకవేళ అపస్మారక స్థితిలో ఉంటే నోటి ద్వారా ఎలాంటి ద్రవాన్ని ఇవ్వకూడదు. దోస, పుచ్చకాయ, దానిమ్మ, అరటిపండు తినిపించవచ్చు. నిమ్మరసం, కొబ్బరినీరు తాగించవచ్చు.

## గోవధ నిషేధ చట్టాలపై ముస్లింలకు అవగాహన



**సైదాపురం, మే 24, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురంలోని పోలీసు స్టేషన్ నందు జుమ్మా మజీద్ కమిటీ ముస్లిం సభ్యులకు సైదాపురం ఎస్సై దుర్గా ప్రసాద్ ఆదివారం గోవధ నిషేధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు గోవధ నిషేధ చట్టాలపై ముస్లిం పెద్దలకు పలు సూచనలు అందించడం జరిగిందని తెలిపారు. రానున్న బక్రీదు పండుగ సందర్భంగా ఎవరు గోహింసలకు పాల్పడకుండా ప్రశాంతమైన వాతావరణంలో సంతోషంగా పండుగను జరుపుకోవాలని సూచించారు. అదే విధంగా మండలంలో ఎవరైనా గోవులను అక్రమంగా బయట ప్రాంతాలకు తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## వాహనదారులు సరైన పత్రాలు కలిగి ఉండాలి



**సైదాపురం, మే 24, ప్రభాతవార్త** మండలంలోని వాహనదారులు సరైన పత్రాలు అందుబాటు లోఉంచుకోవాలని ఎస్సై దుర్గాప్రసాద్ తెలి పారు. స్థానికరామసాగరం రోడ్డు సమీపంలో ఆదివారం ఆయన వాహనాలు తనిఖీ చేశారు. సరైనపత్రాలులేని వాహనాలపై జరిమాన విధించారు.మాట్లాడుతూ వాహనాలు నడిపే వారుఖచ్చితంగా ప్రభుత్వ నిబంధనలు పాటించి సరైన పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.ముఖ్యంగా మద్యం సేవించివా హనాలు నడపకూడదని, అలా నడిపితే వారిపై భారీ జరిమాన విధించి కేసులునమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ సరైన పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.